నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 12 సంచిక: 113 శనివారం,21 సెప్టెంబర్ 2024 పేజీలు - 4 వెల : 3/-




# గుడ్ న్యూస్ చెప్పిన సీఎం

## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు

వాస్తవ తెలంగాణ న్యూస్ : రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త తెలిపారు. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే ప్రజా పాలనలో భాగంగా కొత్త రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా తాజాగా మ-రోసారి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. కొత్తగా పెళ్లిలు అయిన వారు, వేరు కుటుంబాలు ఏర్పాటు చేసిన వారు, ఇలా అర్హులై రేషన్ కార్డు లేని చాలా మందికి కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఇందులో భాగంగానే తాజాగా గురువారం సీఎం రేవంత్ రెడ్డి కీలక వివరాలను వెల్లడించారు. కొత్త కార్డుల కోసం అక్టోబరు 2 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు తెలిపారు. రేషన్‌కార్డుల జారీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహలతో కలిసి ఆయన గురువారం సమీక్ష నిర్వహించిన అనంతరం ఈ వివరాలను వెల్లడించారు. రేషన్ కార్డుల జారీకి పటిష్ఠ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం ఈ సందర్భంగా సూచించారు. అర్హులైన వారందరికీ డిజిటల్ రేషన్‌కార్డులు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. రేషన్‌కార్డుల విధివిధానాలు, డిజిటల్ కార్డుల విషయమై మరోసారి సమీక్ష నిర్వహించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రేషన్ కార్డులకు సంబంధించి అర్హుల ఎంపిక, హెల్త్ కార్డుల జారీ వంటి అన్ని అంశాలపై చర్చించనున్నారు. ఇక ప్రభుత్వ పథకాలన్నింటికీ రేషన్ కార్డును ప్రామాణికంగా మార్చడంతో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు పెద్ద ఎత్తున ఎదురు చూస్తున్నారు. స్కిల్ వర్సిటీ కోసం 150 ఎకరాలు, రూ. 100 కోట్లు.ఇదిలా ఉంటే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా సీఎం రేవంత్ వేగంగా అడుగులు వేస్తున్నారు. 'తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డు'తో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ కీలక విషయాలను తెలిపారు. 'తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సీఎం పిలుపునిచ్చారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున వర్సిటీకి 150 ఎకరాల స్థలం, రూ. 100 కోట్లు కేటాయించినట్లు సీఎం రేవంత్ తెలిపారు. నిర్వహణకు అవసరమయ్యే కార్పస్ ఫండ్ ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు కూడా ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. కా






# కేరళను వైరస్‌లు వణికిస్తున్నాయి.

కేరళను వైరస్‌లు వణికిస్తున్నాయి. ఇప్పటికే.. మంకీ పాక్స్ కేరళను షేక్



చేస్తుండగా.. నిఫా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. అంతేకాదు.. ఒకే వ్యక్తిలో అటు నిఫా.. ఇటు మంకీపాక్స్ లక్షణాలు బయటపడుతుండడం కేరళను మరింత కుదిపేస్తోంది. మంకీ పాక్స్.. నిఫా వైరస్ వ్యాప్తితో కేరళతోపాటు సరిహద్దు రాష్ట్రాలు అలెర్ట్ అయ్యాయి. తమిళనాడు- కేరళ బోర్డర్‌లో హైఅలెర్ట్ ప్రకటించి తనిఖీలు ముమ్మరం చేయడం కలకలం రేపుతోంది.

యూఏఈ నుంచి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తి

కరోనా తగ్గిందిలే అనుకునే లోపే.. వరుస వైరస్‌లు ప్రపంచాన్ని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం వరల్డ్ వైడ్‌గా పలు దేశాలను వణికిస్తోన్న నిఫా వై-రస్, మంకీపాక్స్ వ ు న దే శ ం లో న ా హడలెత్తిస్తున్నాయి. ప్రధానంగా.. కేరళను ఆ రెండు వైరస్‌లు కలవరపెడుతున్నాయి. ఇటీవల యూఏఈ నుంచి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తికి మంకీపాక్స్ వైరస్ సోకినట్లు కేరళ వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేర-ళలోని మలప్పురం జిల్లాకు చెందిన ఆయన మంకీపాక్స్ లక్షణాలతో ఆస్పత్రిలో చేరినట్లు తెలిపింది. మంజేరీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతని శాంపిల్స్‌ను కోజికోడ్ వైరాలజీ ల్యాబ్‌కు పంపగా.. పాజిటివ్‌గా తేలింది. దాంతో.. దేశంలో రెండో మంకీపాక్స్ కేసు రికార్డ్ అయింది. అలెర్ట్ అయిన కేరళ అధికారులు.. దుబాయ్ నుంచి వచ్చిన ఆ వ్యక్తి ఎవరెవర్ని కలిశారో వారిని ట్రేస్ చేసే పనిలో పడ్డారు. 16మందిని గుర్తించి ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. ఈనెల 9న తొలి మంకీపాక్స్ కేసు నమోదు అయింది. మళ్లీ తెరపైకి నిఫా వైరస్ఒకవైపు కేరళను మంకీపాక్స్ వణికిస్తుండగా.. ఇప్పుడు నిఫా వైరస్ మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా.. ఒక వ్యక్తికి నిఫా వైరస్ నిర్ధారణ కావడం కలకలం రేపుతోంది. అప్రమత్తమైన అధికార యంత్రాంగం.. అతనితో కలిసి ఉన్న 268 మందిని ఐసొలేష-న్‌లో ఉంచారు కేరళ అధికారులు. వారిలో 81 మంది హెల్త్ కేర్ వర్కర్స్, 177మంది ప్రైమరీ కాంటాక్ట్ ప్రజలు, 90మంది సెకండరీ కాంటాక్ట్ ప్రజలుగా గుర్తించారు. అయితే.. ప్రైమరీ కాంటాక్ట్ లిస్టులోని

# స్థానికత వ్యవహారంపై తెలంగాణ 'నీట్' అభ్యర్థులకు ఊరట.. ధర్మాసనం తీర్పు ఇదే!




హైదరాబాద్, సెప్టెంబర్ 120: నీట్ కౌన్సెలింగ్ లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. స్థానిక విషయమై హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు 'నీట్' కౌన్సెలింగ్ కి హాజరయ్యేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా మార్కులు ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సుప్రీంకోర్టుకు చెప్పింది. పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపారు. విచారణ సందర్భంగా ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. స్థానికతను నిర్ధారిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా మళ్ళీ కోర్టును ఆశ్రయించారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ వాదనలతో విద్యార్థుల తరపు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడు సంవత్సరాలు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికత దూరం చేయకూడదని విద్యార్థుల తరపు న్యాయవాది తెలిపారు. కేసు మెరిట్స్‌లోకి వెళ్లే సమయం ఇప్పుడు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పాలని సీజేఐ కోరారు.

విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమ-యాభావం కారణంగా ఈ ఒక్కసారికి మినహాయింపు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్ కి హార-య్యేందుకు అవకాశం కల్పిస్తూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో గత కొన్ని వారాలుగా కోర్టులో నానుతున్న స్థానకత వ్యవహారం కొలిక్కివచ్చినట్లైంది.

కాగా తెలంగాణలో శాశ్వత నివాసం ఉంటున్న స్థానికులకు రాష్ట్ర వైద్య, దంత వైద్య కాలేజీల్లో అవకాశం కల్పించాల్సిందేనని తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 5న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిని సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం విచారించింది. వైద్య కళాశాలల్లో ప్రవేశాలు అంతకంత ఆలస్యం అవుతుండటంతో.. దీనిపై త్వరగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరింది. అందుకు సమ్మతి తెలిపిన సీజేఐ త్వరతి గతిన పిటిసన్‌ను విచారించి పరిష్కరించింది.

# ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు





హబ్సిగూడ, సెప్టెంబర్ 20 (వాస్తవ తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్టపడి పని చేసాం పార్టీ పదవులలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు లు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీ కోసం అహర్నిశలు పనిచేశామని తమకు తగిన గుర్తింపు నుంచి పార్టీ పదవులను అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నట్లు వారి వివరించారు.

# ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబి: ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్‌రెడ్డి





హబ్సిగూడ, సెప్టెంబర్ 20( వాస్తవ తెలంగాణ): ఉప్పల్ నియోజకవర్గంలో హబ్సిగూడ లో ఈద్ మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ప్రాంతాలలోని మసీదులలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హబ్సిగూడ డివిజన్ నవరంగ్ గూడా లో నయీమ్ (మున్నా ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నయీమ్ ,షబ్బీర్ తదితరులు పరమేశ్వర్‌రెడ్డిని తౌఫిక్ ,రఫీక్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో నామ్ రాజి రెడ్డి ,ఉపేందర్ రెడ్డి ,జిల్లు ,భాను ,జంగయ్య ,షాగా శ్రీధర్ ,రఘు ,భాస్కర్ ,శంకర్ గౌడ్ ,నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏఎస్ రావుకు నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, సెప్టెంబర్ 20( వాస్తవ తెలంగాణ ):డాక్టర్ ఎ.ఎస్ రావు 110 వ జయంతి సందర్భంగా ఎ.ఎస్ రావు నగర్ లోని వారి విగ్రహానికి శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ రంగంలో నాయకుడిగా ముందుండి దేశాన్ని, యువ శాస్త్రవేత్తలను నడిపించిన డాక్టర్ ఏఎస్ రావు మానవతా వాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ,%దీ=చా% పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలోనీ పోస్ట్ కు స్పందించిన:కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్







చిలుకానగర్, సెప్టెంబర్ 20 ( వాస్తవ తెలంగాణ): చిల్కానగర్ డివిజన్ లోని ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ వెనక మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు పాడైపోయిన విషయాన్ని సోషల్ మీడియాలో చూసి వెంటనే స్పందిస్తూ ఓపెన్ జిమ్ముని సందర్శించి పాడైపోయిన పరికరాలను వాకర్స్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ కి చూయించుతూ మున్సిపల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ వచ్చే వాకర్స్ కి సరిపోడం లేదని మరొక కొత్త జిమ్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ని కోరడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఓపెన్ జిమ్ ప్రాంతం నుండే ఫోన్ ద్వారా జోనల్ కమిషనర్ తో మాట్లాడారు. పాడైపోయిన పరికరాలను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ప్రజలు అధిక సంఖ్యలో ఓపెన్ జిమ్ వాడుతున్న విషయాన్ని వారికి చెబుతూ మరొక కొత్త ఓపెన్ జిమ్మును ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ పాడైపోయిన ఓపెన్ జిమ్ పరికరాలను వెంటనే మరమ్మత్తులు చేయిస్తానని కొత్త జిమ్ము కు కూడా ప్రతిపాదనలు పెట్టి వెంటనే మంజూరు ఇచ్చి కొత్త జిమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సోషల్ మీడియాలో ఓపెన్ జిమ్ సమస్యను చూసి వెంటనే స్పందించిన కార్పొరేటర్ మీరేనని అక్కడ ఉన్న వాకర్స్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ను ప్రశంసిస్తూ చప్పట్లతో వారిని అభినందించారు.

# శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



రామంతాపూర్, సెప్టెంబర్ 20 ( వాస్తవ తెలంగాణ ): శ్రీనివాసపురంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో రామంతపూర్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు, అనంతరం కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో చింతోజు శ్రీనివాస చారి, తంగేళ్లపల్లి లింగం చారి, రామస్వామి, ప్రభాకర్ చారి, రత్నం చారి, శ్రీనివాస చారి, ఎల్లా చారి, సోమయ్య చారి, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి టీపీసీసీ చీఫ్ కు మహేష్ గౌడ్ ను ఆహ్వానించిన రాష్ట్ర యజ్ఞ కమిటీ



ఉప్పల్, సెప్టెంబర్ 20 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమించబడ్డ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేసి ఉప్పల్ బగాయత్ లో ఈనెల 22వ తేదీన నిర్వహించే విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ఆహ్వానించిన విశ్వకర్మ రాష్ట్ర యజ్ఞ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు లాల్కోట వెంకటాచారి , యజ్ఞ కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు బిక్షపతి చారి , రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు , గుంటోజు భీష్మాచారి , పోలోజు శంకరాచారి ,బంగారు అశోక్ రాజ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



ఉప్పల్, సెప్టెంబర్ 20( వాస్తవ తెలంగాణ ):తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు, పబ్బోజు బిక్షపతి చారి, భీష్మ చారి లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ తగిన ప్రాధాన్యత కల్పించిందని పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వెల్లడించారు.

# వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మౌలాలి, సెప్టెంబర్ 20( వాస్తవ తెలంగాణ ): మీర్ పేట హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను శుక్రవారం ఉదయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం శుభదాయకమని పేర్కొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం: విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రాంరెడ్డి

హబ్సిగూడ, సెప్టెంబర్ 20 (వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ సెక్షన్ పరిధిలో ఈనెల 21 వ తేదీ శనివారం శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా 11 కెవి హెచ్ఎంటి నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏ.ఏ.ఈ.ఎన్. రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో హైకోర్టు కాలనీ, బ్యాంకు కాలనీ, బాపూజీ నగర్, హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ 2 నుండి 12 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. 11 కెవి పెద్ద చెరువు ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆ సమయంలో హెచ్ఎం హెచ్ టి సర్వీస్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11 కెవి హబ్సిగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆ సమయంలో కాకతీయ నగర్, హబ్సిగూడ సీట్ నెంబర్ 3 నుండి 7 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11 కెవి గ్రీన్ హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నా ఒంటిగంట వరకు



విద్యుత్ సరఫరా ఉండదని ఆ సమయంలో గ్రీన్ హిల్స్ కాలనీ, బృందావన్ కాలనీ, వసంత విహార్ కాలనీ, వివి నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏ.ఏ.ఈ. ఎన్. రామిరెడ్డి విజప్తి చేశారు

# ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ ఇచ్చినందుకు కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బెంద్రం రాజిరెడ్డి కృతజ్ఞతలు



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:ఎన్నికల హామీ మేరకు గృహ జ్యోతి పథకం కింద 39వ డివిజన్లో నిత్యవసర ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ ఇచ్చినందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారికి అలాగే మన మంత్రివ-ర్యులు దుద్దుల శ్రీధర్ బాబు గారికి 39వ డివిజన్ పక్షాన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బెంద్రం రాజిరెడ్డి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ యువజన విభాగం నాయకుడు పల్లె హరీష్ రెడ్డి గంగా రామకృష్ణారెడ్డి కాదశి కుమార్ కోసం చంద్ర ప్రకాష్ రెడ్డి జూల పోషం మొండయ్య కాజిపల్లి లింగయ్య నవలతో కదార్ల రామన్ బాబు గుంపుల బాలరాజ్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# డివిజన్ ప్రజల గుండెల్లో నిలిచి ఆదరణ పొందిన నాయకుడిగా ఆర్కే గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్

రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:శుక్రవారం రోజు స్థానిక విట్టల్ నగర్ 13 డివిజన్ లో గత 8 రోజుల నుండి ఆర్కే గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్ తన మేని ఫెస్టివల్ తో కూడిన కరపత్రాలను ఎనిమిది రోజుల నుండి ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై ఆర్కే గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్ చేపట్టిన గడప గడప కి కరపత్రిక పంపిణి డివిజన్ ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చింది ప్రవీణ్ మాట్లాడుతూ ఇంతటి మహత్ కార్యానికి నన్ను ఆదరించి అక్కున చేర్చుకున్న మా 13 వ డివిజన్ మహిళలకు, పెద్ద మనుషులకు, యువతకి కటుకు ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే డివిజన్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.



# చోటకుర్ లో స్వచ్ఛత హీ సేవ




**హాజరైన మండల ప్రత్యేక అధికారి బాలరాజ్**

చోట కుర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 20 :మండల కేంద్రం చోట కుర్ లో శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి బాలరాజ్ హాజరయ్యారు డ్వాక్రా సంఘాల మహిళలు ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు పారిశుద్ధ సిబ్బంది గ్రామంలో ప్రధాన వీధుల్లో పర్యటించారు మాత్మ గాంధీ జన్మ ఉత్సవాన్ని పురస్కరించుకొని వచ్చేనెల 2వ తేదీ వరకు ఈజాతకులకు ఈ స్వచ్ఛత హి సేవ కొనసాగుతుందని ప్రత్యేక అధికారి బాలాజ్ తెలిపారు తడి పొడి చెత్తను బుట్టలో వెయ్యాలంటూ అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆయన సూచించారు అనంతరం మండల ప్రత్యేక అధికారి బాలరాజ్ ను చోట కుర్ గ్రామ నాయకుడు కోల్కారి మొగులయ్య ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ శ్రీకాంత్ గౌడ్, ఇంటెలిజెంట్ ఆఫీసర్ నాగేశ్వరరావు ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్ పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్ , కైసర్ గౌని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం: మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



**చెత్త వద్దు.. స్వచ్ఛతే ముద్దు: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని 15వ వార్డులో తడి చెత్త – పొడి చెత్త విషయమై డోర్ టు డోర్ మునిసిపల్ సిబ్బందితో కలిసి ప్రజలకు కమిషనర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల పైన, వీధులలో చెత్త వేయరాదని, తడి చెత్త పొడి చెత్త వేరుగా చేసి మున్సిపాలిటీ చెత్త బండిలో మాత్రమే చెత్త వేయాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రామిరెడ్డి, కౌన్సిలర్లు, మేనేజర్ అంజన్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వి ఆర్ ఎస్ సాయి దత్త అపార్ట్మెంట్ లో అతి ఘనంగా గణేష్ నిమజ్జనం

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్ టు రోడ్ నెంబర్ 21 లోని వి ఆర్ ఎస్ సాయి దత్త అపార్ట్మెంట్ లో గణేష్ నిమర్జనం కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 సంవత్సరాల నుండి గణేష్ నవరాత్రులు ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వి ఆర్ ఎస్ సాయి దత్త అపార్ట్మెంట్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు మహిళలు ఆటపాటలతో అలరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రసన్న అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గణనాథుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని



మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఐకమత్యంతో గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు.

# ఎంఎల్ఏ మల్లరెడ్డి నాగారం 7వ వర్డ్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనా

**వర్డ్ అభివృద్ధి కీ ఎంతైనా కృషీ చేస్తా. కౌన్సిలర్ సబితా ఆంజనేయులు గౌడ్.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం 7వ వార్డు మెయిన్ రోడ్డు పెట్రోల్ పంపు నుండి చర్లపల్లి వెళ్లే రోడ్డు పనులు రూ. 22 లక్షలు మరియు ఎల్లమ్మ కాలనీ లో రోడ్డు మరియు డ్రైనేజ్ రూ. 17 లక్షల పనులకు మాజీ మంత్రి ఎంఎల్ఏ మల్ల రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతు పనులన్నీ నాణ్యతతో , వీలైనంత త్వరగా పనులు పూర్తీ చేయాలని సంబంధిత అధికారులనూ ఆదేశించారు.స్తానిక కౌన్సిలర్ సబితా అంజనేయులు గౌడ్ మాట్లాడుతు వర్డ్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వర్డ్ అభివృద్ధికి ఎంతైనా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి, కమిషనర్ రాజేంద్ర కుమార్, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్స్, బిఆర్ఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే అధికారులను బంధిస్తాం



వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ రిపోర్టర్ రవికుమార్: సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని ఇసోజిపేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి పెద్ద చెరువు ప్రక్కన ఉన్న ఒక్క ఎకరా 20 గుంటల వరి చేను మునిగిపోయి వరి మొత్తం కుళ్ళిపోతుందని శివ నల్ల దశరథ అన్నారు, అలాగే మంగలి రాములుకు చెందిన ఒక్క ఎకరా పత్తి నీట మునగడంతో ఎరుపు రంగుగా మారిందని మరియు గొల్ల వెంకటేశం కు చెందిన రెండు ఎకరాముల పత్తి పంట దెబ్బ తిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ,సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా రేపు వస్తాం మాకు వస్తాం అంటూ అంటున్నారని వారన్నారు, ఇప్పటికైనా వచ్చి ప్రభుత్వము నుండి సహాయం వచ్చే విధంగా చూడాలని వారన్నారు ,పంటపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న వారంతా అప్పులు తెచ్చి పెడితే ఈ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు లబోదిబోమంటున్నారు ,రైతుకు పంట నష్టం క్రింద ఆర్థిక సాయం అందజేయాలని లేనియెడల గ్రామంలో నష్టపోయిన రైతులందరం కలిసి గ్రామానికి చెందిన బస్ స్టాప్ వద్ద ధర్నా చేయడమే కాకుండా రోడ్లన్నీ నిర్బంధిస్తామని వారన్నారు, అంతే కాకుండా ఈ వానకాలపు పంటకు రైతుబంధు ఇప్పటివరకు అందలేదని రైతుల కష్టాలు తీర్చాలని వారు కోరారు, రైతుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వ్యవసాయ శాఖ అధికారుల ను బంధిస్తామని లేదా రైతులందరం కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు

# విద్యార్థినిలకు స్పోర్ట్స్ యూనిఫామ్ కొరకు 25వేలు అందజేత

వాస్తవ తెలంగాణ, పటాన్చెరు: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ప్రభుత్వ బాలికల పా-ఠశాలలో చదువుతున్న విద్యార్థినులు జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ ఆడుతూ చక్కని ప్రతిభను కనబరుస-త్తున్న విద్యార్థినులకు స్పోర్ట్స్ యూనిఫామ్ కొరకు శుక్రవారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ 25వేల రూపాయలను బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ స్పందనకి అందజేశారు. ఈ




కారణ్యక్రమంలో, పిఈటి గౌసుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు నరసింహులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి నాలాను పరిశీలించిన



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ: రామచంద్రపురం డివిజన్ అశోక్ నగర్, జ్యోతి నగర్ కాలనీ మధ్యలో నూతనంగా 95. 00 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నాలా ను శుక్రవారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్ తో కలిసి రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ పరిశీలించారు. పూర్తి అయింది కావున పని త్వరత్వరగా నాణ్యత రాజి లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న ఓపెన్ డ్రైన్ కొన్ని సంవత్సరాలు ఉండాలకి కావున క్యూరింగ్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

# ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది




వాస్తవ తెలంగాణ, పటాన్చెరు: అమీన్పూర్, ఐడీఏ బొల్లారం, తెల్లాపూర్ లోని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మిస్తున్నారని, కొంత మంది వాటిని యథేచ్ఛగా విక్రయిస్తున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు గురువారం ఆరోపించారు. ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందని పేర్కొన్నారు. పట్టణాల్లో ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత పురపాలక కమిషనర్లపై ఉందన్నారు. హైడ్రాను జిల్లాలకూ విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆక్రమణలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల ధర్నా




వాస్తవ తెలంగాణ, సంగారెడ్డి: ఆరోగ్యశ్రీ ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ట్రస్టు కింద 17 సంవత్సరాలు నుంచి పని చేస్తున్న కనీస వేతనాలు అమలు చేయడం లేదని విమర్శించారు. నెలకు కనీస వేతనం 35000 ఇవ్వాలని కోరారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.

# కాలుష్యపు కోరల్లో బొబ్బిలి కుంట



వాస్తవ తెలంగాణ, సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న బొబ్బిలి కుంట చెరువు కలుషితమవుతోందని స్థానికులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాంతినగర్, నారాయణరెడ్డి కాలనీల నుంచి వచ్చే మురుగునీరు, చెత్త చెదారం వేయండంతో బొల్లికుంటలోకి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి మురుగు నీటిని వేరే మార్గంగా మళ్లించాలని కోరుతున్నరు. చెరువు పూడిక తీయించి శుభ్రం చేయించాలని విన్నవించారు.

# గణనాథుడి కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలి

**- కాంగ్రెస్ యువ నాయకులు ఎం నరేందర్ రెడ్డి**
**- రెండు లక్షల 11 వేలకు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ లడ్డు కైవసం**

గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:గణనాథుడి కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలని కాంగ్రెస్ యువనాయకులు ఎం నరేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గణనాథుడి లడ్డును పోటా పోటీగా వేలంపాడి 2 లక్షల 11 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుడి కృపతో గుమ్మడిదల మండల ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు



యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీతమ్ ఎన్ సీసీ యూనిట్‌ను తనిఖీ చేసిన కమాండర్





వాస్తవ తెలంగాణ న్యూస్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని ఎన్ సీసీ యూనిట్ నిజామాబాద్లోని 33 (తెలంగాణ) బెటాలియన్ ప్రధాన కార్యాలయ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన వెంట 33 (తెలంగాణ) బెటాలియన్, సంగారెడ్డి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రమేష్ సిరియాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ సి. మధుసూదనరావు కూడా ఉన్నారు. తనిఖీ సందర్భంగా, కల్నల్ సునీల్ అబ్రహం గీతం ఎన్సీసీ క్యాడెట్లతో ముఖాముఖి చర్చించడంతో పాటు, వారి అత్యుత్తమ పనితీరును ప్రశంసించారు. ఉన్నత ప్రమాణాలను చేరుకోవడానికి స్థిరమైనై శిక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సామాజిక సేవకు మాత్రమే కాకుండా దేశ నిర్మాణంలో కూడా ఇతోధికంగా సహకరిస్తున్న ఎన్సీసీ ప్రయోజనాలను సహ-పాఠ్య కార్యకలాపంగా అయన అభివర్ణించారు. ఎన్సీసీ సీ సర్టిఫికేట్ కలిగి ఉండడం వల్ల విద్యార్థి బయోడేటా విలువ గణనీయంగా పెరుగుతుందని, ఉద్యోగ అవకాశాలను 30 శాతం పెంచుతుందని, ప్రభుత్వ, రంగ సంస్థలలో వెయిటేజిని అందజేస్తుందని క్యాడెట్లకు కల్నల్ నివరించారు. సాయుధ దళాలలో ప్రత్యేక ప్రవేశ అనకాశాలు అందుబాటులో ఉన్నాయని, సుహారాష్ట్ర, ప్రభుత్వం ఎన్సీసీ క్యాడెట్లకు పోలీసు ఐదు శాతం వెయిటేజీని నుంజూరు చేస్తున్నట్టు కల్నల్ సునీల్ నెల్లడించారు. ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ శిబిరాలలో పాల్గొనడానికి ఎంపికయిన పలువురు గీతం ఎనీ సీసీ క్యాడెట్లను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. మహిత కొండూరి యువత మార్పిడి కార్యక్రమం 2024-25కు ఎంపికెనేపాల్లో



భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. అబ్దుల్ హదీ పరీక్, నికేత్ సుందరాశెట్టి, మహితా కొండూరి, శిఖా సింగ్ రాథోడ్లు సర్వీస్ సెలక్షన్ బోర్డ్ శిక్షణా కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఎస్.రిత్విక, కె. కీర్తిలు లక్షద్వీప్, కాకినాడలలో నిర్వహించనున్న ప్రత్యేక జాతీయ సమగ్రత శిబిరానికి ఎంపికయ్యారు. ముకుల్ అస్సాంలోని స్పెషల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్కు ఎంపికయ్యాడు. గణతంత్ర వేడుకలలో పాల్గొనే వారి తుది విడిత ఎంపిక చేయడం కోసం నిజామాబాద్లో నిర్వహించనున్న క్యాంపుకు గోవిందు లిఖిత, ధరణికోట జిశాంతిక, శౌర్య కొండపల్లి ఎంపికయ్యారు. తొలుత, కల్నల్ సునీల్ అబ్రహంను గీతం హెదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీఏసీఎస్ఆర్ వర్మ, ఎన్సీసీ అధికారి ఎస్. అజయ్ కుమార్లు స్వాగతించి, సత్కరించారు.

# ఆదరించిన దాత కూనూరు సాయి కుమార్ గౌడ్ ఘనమైన సన్మానం

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: మండలంలోని బోగారం



గ్రామానికి చెందిన భజరంగ్ యూత్ నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యూత్ ని అదరించి డీజే సౌండ్ బాక్స్ లు దాతగా ముందుకు వచ్చి సహకరించిన కూనూరు సాయి కుమార్ గౌడ్ ను మండపం పరిధిలోకి పూల వర్షం లాగా పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అక్కడ నిర్వహించిన లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన చిరగొని ఉష - బిట్టు దంపతులు వేలంపాటలో పాల్గొని గ్రామంలోనే అధికమైన అమౌంట్ జీ బ్రేక్ చేసి అత్యధికంగా రూ.33216/- రూపాయికి లడ్డూను కైవసం చేసుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం వారి



కుటుంబ సభ్యులకు లడ్డు అందజేశారు. భజరంగ్ యూత్ కి పలు రకాలుగా సహకారాలు అందించిన వారందరికీ యూత్ సభ్యులు మండపం పరిధిలో ఘనంగా సన్మానించి, దేవుని కృపలు అందరీ కుటుంబాలకి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనుకు రాము, బోగ అనిల్, తనుకు గిరి, తనుకు శివ, చిరగొని సాయి, బొడ్డుపల్లి నాని, కూనూరు గణేష్, కూనూరు ఉమేష్, బొగ బాణు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద హొతూరు లో పౌష్టికాహార ఉత్సవాలు ప్రారంభించిన సిడిపిఓ మద్దమ్మ.

కర్నూలు జిల్లాఆలూరు సెప్టెంబర్ 20 వాస్తవ తెలంగాణ న్యూస్:-





ఆలూరు మండలం పరిధిలోని పెద్ద హొతూరు గ్రామంలో సిడిపిఓ మద్దమ్మ ఆదేశాల మేరకు సూపర్వైజర్లు ఈరమ్మ,పద్మావతి, ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు బాల బాలికలకు పౌష్టిక ఆహార ఉత్సవాల్లో భాగంగా పుష్టికరమైన ఆహార పదార్థాలను త-యారుచేసి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, బాల బాలికలకు అందజేశ-ారు. ఈ సందర్భంగా సిడిపిఓ మద్దమ్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు పౌష్టికాహార ఉత్సవాలు జరుపుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో మండలం పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఇలాంటి పౌష్టిక ఆహార ఉత్సవాలు జరుపుకోవాలని సిడిపిఓ మద్దమ్మ తెలియజేశారు. అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలు తమ విధి నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా బాల బాలికలకు మరియు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కార్యకర్తలు శిశు మరణాలు జరగకుండా చూడాలని, విద్యార్థులకు ఆటపాటలతో విద్యను నేర్పించాలి ప్రతి విద్యార్థిని మన పిల్లవాడిగా భావించి వారిని స-త్ప్రవర్తనలో నడిపించాలని ఆమె అన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు సకాలంలో అందించి వారి ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత అంగనవాడి కార్యకర్తలపై ఉంటుందని ఆమె అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పౌష్టికాహార ఉత్సవాలను నెల రోజులపాటు మంచి పుష్టికరమైన ఆహార పదార్థాలను తయారు చేసి అంగన్వాడీ పిల్లలకు మరియు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందించాలని ఆమె మరొకసారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలూరు మండలం అంగనవాడి వర్కర్స్ పాల్గొన్నారు.

# ఈ ప్రాంతాల్లో నేడు కరెంట్ కూ అంతరాయం

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం



మున్సిపాలిటీ కీసర సబ్ స్టేషన్ బోగారం 11కేవీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా కీసర లోని కీసర టౌన్, మెగన కన్వెన్షన్, వెంకటరెడ్డి కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, 11కేవీ రాంపల్లీ దయారా దయరా సబ్ స్టేషన్ 11: 30నుండి 12:00 గంటలవరకు కీసర దాయారా, బిస్లారీ కంపెనీ, రంపల్లీ ధయారా, 11కేవీ కరీంగూడ రాంపల్లి సబ్ స్టేషన్ 12:00నుండి 12:30 వరకూ తారక ఎంక్లేవ్, మోడి బిల్డర్స్, శుభకర ఎన్క్లేవ్, కాకతీయ గోల్డెన్ కౌంటీ, గోధుమ కుంటా, కుందనపల్లి, 11కేవీ ఆర్టీసీ ఫీడర్ సబ్ స్టేషన్ 12: 30నుండి 1:00 వరకూ ప్రజసాయి గర్డెన్ , హెవెన్ డౌన్ కాలనీ, శ్రీనివాస్ నాగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, రైక్విల్ ఫార్డ్ స్కూలు, 11కేవీ చి లక్ష్మీ ఫీడర్ కీసర సబ్ స్టేషన్ 1:00 నుండి1: 30వరకూ కుందన్ పల్లి,రామలింగేశ్వర కాలనీ, చిర్యాల విలేజ్ పార్ట్. 11కేవీ బర్షిగూడ ఫీడార్ రాంపల్లిదయర సబ్ స్టేషన్ 1:30, నుండీ 2: 00గంటల వరకూ బొగరం విలేజ్, లాలన్ గుడ, రాంపల్లి దయార ఇండస్ట్రియల్ భవిత ప్లాస్టిక్, సిరి సర్క్యూట్ శిరి టెక్నాలజీ .మరియు ట్రీ కాట్టింగ్ కారణంగా 11కేవీ కరింగూడ ఫీడర్ రాంపల్లి దయర సబ్ స్టేషన్ 11:00నుండి 12: 30గంటల వరకూ జాఫర్ గుడ, ఇందిరమ్మ కాలనీ, కీసర దాయర. 11కేవీ బర్శిగూడ ఫీడర్ రాంపాల్లి దయరా సబ్ స్టేషన్ 2: 00నుండీ 3: 30గంటల వరకూ బోగరం విలేజ్, లాలన్ గుడ, రాంపల్లి దాయరా, దాయార ఇండస్ట్రియల్, సిరి సర్క్యూట్, సిరి టెక్నాలజీ. లలో మరమ్మత్తుల మరియు ట్రీ కాటింగ్ కారణంగా కరెంటు అంతరాయం ఉంటుంది అని కీసర కరెంటు సబ్ స్టేషన్ అధికారుల తెలిపారు.

# బి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ముందు ధర్నా



ఆర్మూర్ సెప్టెంబర్19, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి సావన్ కుమార్ :భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్) చలో ఈ. పి.ఎఫ్ .ఓ పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ కార్యాలయం ముందు బి .ఎం .ఎస్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈపీఎస్ 95 స్కీం కింద పెన్షన్ 1000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని దానిని 5 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయుష్మాన్ భారత్ ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం కల్పించాలని డిమాండ్ చేశారు 30వ తేదీ జరగబోయే సబ్ కమిటీ సమావేశంలో కనీస పెన్షన్ 5000 రూపాయలను ప్రకటించాలని లేనిచో దేశవ్యాప్త ఆందోళన చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్ తెలంగాణ ఉపాధ్యక్షుడు ఎర్ర స్వామి కుమార్ ,తెలంగాణ బీడీ కార్మిక సంఘం సంఘటన కార్యదర్శి పెద్ది శివయ్య, జిల్లా అధ్యక్షుడు దామోదర్ ,రాష్ట్ర కోశాధికారి కంది కొండల్ రెడ్డి ,సత్యం ,తల్వార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ :సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది అవిశ్రాంత కృషి ప్రశంసనీయం రాష్ట్రవ్యాప్తంగా వైభవంగా జరిగిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. చక్కటి సమన్వయంతో పనిచేసి, నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేసిన అన్ని విభాగాల అధికారులు, నిర్వాహకులు మరియు సిబ్బందిని కమీషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. సీసీటీవీల ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్ర-స్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తూ అందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేయడానికి అవసరమైన సాంకేతికపరమైన తోడ్పాటు అందించిన ఐటీ సెల్ సిబ్బందిని కమిషనర్ ప్రశంసించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేలా తగిన బందోబస్తు ఏర్పాట్లతో పాటు అన్నిరకాల చర్యలు తీసుకోవడం వల్లే సామరస్య వాతావరణంలో వేడుకలు జరిగాయని కమిషనర్ పేర్కొన్నారు. నిమజ్జనం జరిగే చెర-ువులు, కుంటల వద్ద క్రేన్లు, బారికేడ్లు, మంచినీటి వసతి, గజ ఈతగాళ్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించామని, నిమజ్జనంకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు పలు దఫాలుగా నిర్వహించామని, కట్టుదిట్టమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించామని కమిషనర్ తెలిపారు. వేడుకల ప్రారంభం నుండి నిమజ్జనం ప్రక్రియ ముగిసే వరకూ అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది అవిశ్రాంతంగా, క్రమశిక్షణతో, అప్రవ-ుత్తంగా విధులు నిర్వర్తించడం వల్లే నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని కమిషనర్ పేర్కొన్నారు. వివిధ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామని, వారి సహకారం కూడా అభినందనీ-యమని పేర్కొన్నారు. అదే విధంగా ముస్లింలు పవిత్రంగా జరుపుకునే మిలాద్-ఉన్-నబీ వేడుకలు కూడా ప్రశాంతంగా జరిగాయని, గణేశ్ నవరాత్రి వేడుకలు, మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్నేహపూర్వక వాతావరణంలో జరగడం రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య ఉన్న సామరస్య వాతావరణానికి ప్రతీక అని కమీషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు.



# క్రీడా ప్రతిభను చాటడం లో గ్రామీణ క్రీడాకారులు ముందంజలో ఉండాలి

**ఉత్సాహభరితంగా సాగిన కళాశాల స్థాయి**
**ఎస్ఆర్ఎం క్రికెట్ టోర్నమెంట్**
**విన్నర్స్,రన్నర్స్ కు బహుమతులు ప్రధానం**
**స్పాన్సర్స్ గా ఆలిండియా ఎస్టీ,ఎస్సీ,బీసీ,మైనార్టీ ఫోరమ్,అణగారిన వర్గాల సమాఖ్య,ఎస్.ఆర్.ఎం ట్రావెల్స్**

గూడూరు (వాస్తవ తెలంగాణ): ఎస్ ఆర్ ఎం ట్రావెల్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18,19 తేదీలలో నిర్వహించిన మండల స్థాయి కళాశాల విద్యార్థుల క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహ భరితంగా సాగింది.ఆర్గనైజర్ అక్కుపల్లి శ్రీకాంత్ యాదవ్ కార్యనిర్వాహణ లో రెండు రోజుల పాటు స్థానిక ఎస్ కే ఆర్ డిగ్రీ కళాశాల లో జరిగిన ఈ క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి.గూడూరు మండలం లోని వివిధ గ్రామాల కళాశాల విద్యార్థులు టోర్నమెంట్ లో పాల్గొన్నారు.గురువారం సాయంత్రం ఎస్ కే ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణం లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ఆలిండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ యునైటెడ్ ఫోరమ్ ఎస్టీ విభాగం చైర్మన్ మాకాని వెంకటేశ్వర్లు,అణగారిన వర్గాల సమాఖ్య రాష్ట్ర సమన్వయ కర్త ఉడతా శరత్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ప్రత్యేక ఆహ్వానితులుగా బీసీ యువజన నాయకులు మేకా శివ కుమార్ యాదవ్, ఆలిండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ యునైటెడ్ ఫోరమ్ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షులు వి.చెంచయ్యలు హాజరయ్యారు.క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ఆదిశంకర(ఇంజనీరింగ్) టీమ్ కు ఆలిండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర సహకారం తో ఫోరమ్ ఎస్టీ విభాగం చైర్మన్ మాకాని వెంకటేశ్వర్లు చేతులు మీదుగా రూ.10,116/-లు అందజేశారు.రన్నర్స్ నారాయణ(ఇంటర్) టీమ్ కు అణగారిన వర్గాల



సమాఖ్య నాయకులు ఉడతా శరత్ యాదవ్,మేకా శివ కుమార్ యాదవ్ లు 5116/- అందజేశారు.ఎస్ ఆర్ ఎం ట్రావెల్స్ సహకారం తో షీల్డ్ లు,ట్రోఫీ లు క్రీడాకారులకు ఇచ్చారు.ఈ సందర్భంగా మాకాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడా ప్రతిభను చాటడం లో గ్రామీణ క్రీడాకారులు ముందంజలో ఉండాలన్నారు.నిరుపేద విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు తమ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర సారథ్యం లో ఎల్ల వేళలా తమ వంతు సహకారం ఉంటుందన్నారు.ఉడతా శరత్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిభ కు పేదరికం అడ్డుకారాదని,విద్యతో విజ్ఞానం ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు విద్యార్థులు పట్టుదల తో కృషి చేయాలన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వానికి,క్రీడా కోటాకు దోహదపడుతాయా న్నారు.ఈ కార్యక్రమం లో ఫోరమ్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ మ-స్తాన్,బీసీ నాయకులు మన్నారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794